# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 09 జులై 2024 | పేజీలు : 05


## నియోజకవర్గ అభివృద్ది కొసం సిఎంకు వినతిపత్రం

**ప్రజాపక్షం/తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ సోమవారం పాలకుర్తి ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి హైదరాబాదలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గంలో చాలా సమస్యలు పేరుకుపోయాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తనకు సహకరించి నిధులను విడుదల చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు. దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.



### భూములకు హద్దులు ఏర్పాటు చేయలని
## కలెక్టర్‌కు రైతుల వినతి



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని కైలాపూర్ శివారులో గల భూములకు మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన దళిత రైతులు వారి భూములను ప్రభుత్వ సర్వేయర్లచే కొలిపించి సరిహద్దులు కేటాయించాలని జిల్లా సమీకృత భవనంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు రైతులు వారి గోడును వినిపించి వినతి పత్రం అందజేశామన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం కైలాపూర్ శివారులో106 మంది రైతులకు తలా రెండు ఎకరాల చొప్పున మొత్తం 212 ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిందని పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఉన్నాయన్నారు. అప్పటి ప్రభుత్వ సర్వేయర్లు ఆ భూములకు సరిహద్దులు కేటాయించకపోవడంతో అందాద కొద్దీ తమ భూములను సాగు చేసుకుంటున్నామనీ, జిల్లా కలెక్టర్ ఏడి డిఐ,తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ గత కొన్ని సంవత్సరాలుగా తిరుగుతున్న కూడా ఎవ్వరు కూడా పట్టించుకోవడం లేదని కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా తెలిపామన్నారు. ప్రభుత్వానికి సర్వే చేయడం కోసం చలాన్ డబ్బులు కట్టినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపామని వినతి పత్రం అందజేసిన అనంతరం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఏడి ల్యాండ్ డిపార్ట్మెంట్ వారికి భూములు కొలిచి ఎవరి రెండు ఎకరాలు వారికి కేటాయించేలా లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కాలనీ దళిత రైతులు ఆరేపల్లి నరసింహారాములు, శనిగరపు మొగిలి, శీలపాక నర్సయ్య, శనిగరపు మధునయ్య, దాసారపు సాంబయ్య, ఆరెపల్లి సారయ్య, కొమురయ్య,పాల్గొన్నారు.

### ప్రజావాణి వినతులను
## త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ప్రజావాణజ వితనులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణజ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల తమ సమస్యలపై కలెక్టర్ మొత్తం 118 వినతులు సమర్పించారు. రెవెన్యూశాఖకు సంబంధించినవి 76, పౌర సరఫరాల శాఖకు 5, జిడబ్ల్యూఎంసి 5, విద్యాశాఖ3, డిఆర్‌డిఓ 3, వైద్య ఆరోగ్య శాఖ1, ఇతర శాఖలకు సంబంధించినవి మొత్తం 118 దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, జడ్పిసిఈఓ రామిరెడ్డిలతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధిష్ట గడువులోగా పరిష్కంచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా హైదరాబాద్‌ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి నుండి స్వీకరించిన జిల్లాకు సంబందించిన అర్జీలు సంబంధిత శాఖల అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి



కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డిలతో కలసి కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రజలు తమసమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చెసి అందచేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు.

అర్హతల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 31 దరఖాస్తులను స్వీకరించారు.ఇ ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్య, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు పునరంకితం కావాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పదువులు లేకున్నా సమాజ సేవకు అంకితం కావాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజాప్రతినిధుల వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా యన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పీటిసి, ఎంపిటిసి సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవలు అందించారు. పదవులు ఉన్నా లేకున్నా సమాజ సేవకు ప్రజాసేవకు అంకితం కావాలన్నారు. మీలాంటి యువతతోనే సమాజ శ్రేయస్సు, ప్రజా శ్రేయస్సు ఉంటుందన్నారు. పదవుల కాలం ముగిసిపోయిందని ఇంట్లో ఉండకుండా ప్రజల్లో తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు సేవ చేయాలన్నారు. మీరు చేసిన సేవలను గుర్తించిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని మళ్లీ అవకాశం ఇస్తారన్నారు. పదువులు లేకున్నా ప్రజా సేవ చేస్తూ ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసుకోవాలన్నారు. అలాగే ఎంపీపీ మార్క సుమలత రజనీకర్‌గౌడ్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజుగౌడ్ మాట్లాడుతూ ప్రజలకు గత ఐదేళ్లలో చేసిన సేవలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు హర్షం వరుణ్‌గాంధీ, ఎంపీటీసీలు బొమ్మగాని భాగ్య రవి, భయ్యా రమా రాజు, ఇందిర రాజిరెడ్డి, మందపల్లి మమత రవిందర్,మండల కోఆప్షన్ ఎండీ అంకూస్ మాజీ వైస్ ఎంపిపి ముద్దం సాంబయ్యమండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ఆయా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సై ఆత్మహత్యకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ డీహెచ్‌పిఎస్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హన్మకొండలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ ఎస్సై ఆత్మహత్యకు కారకులైన సీఐ జితేందర్ రెడ్డితో పాటు కానిస్టేబుల్‌లు శేఖర్, శివ నాగరాజు, సన్యాసి నాయుడు, శుభానీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల మనిషిగా, సామాన్యుల పక్షపాతిగా, మచ్చలేని పోలీసు అధికారిగా ప్రజల మన్ననలు పొందిన శ్రీరాముల శ్రీను అశ్వరావుపేటలో విధులు నిర్వహిస్తుండగా సీఐ జితేందర్‌రెడ్డి అగ్ర కుల దురంహకారంతో నాలుగు సార్లు అకారణంగా మెమోలు జారీ జేసి కుల వివక్షతన ప్రదర్శించాడని అన్నారు. మరో నలుగురు కానిస్టేబుల్‌లతో కలిసి మానసికంగా ఎస్సైని వేధించాడని, ఎస్సైగా బాధ్యతలలో ఉండి తనకే అవమానం జరుగుతున్నా ఎవరికి చెప్పుకోలేని మానసిక స్థితిలో ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు.మృతి చెందిన ఎస్సై కుటుంబానికి ఐదు ఎకరాల భూమితో పాటు అతని భార్యకు గ్రూపు2 ఉద్యోగం, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు కారకులైన సీఐ జితేందర్ రెడ్డితో పాటు కానిస్టేబుల్‌లు శేఖర్, శివ నాగరాజు, సన్యాసి నాయుడు, శుభానీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా




ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, డీహెచ్‌డిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, వేల్పుల సారంగపాణి, కొమురయ్య, బాబు, లత, వనజ, రవి, స్వర్ణ, సృజన, సమ్మక్క, కోమల, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ మృతి కారణమైన సిఐ జితేందర్ రెడ్డిని కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా పనిచేస్తున్న శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐ జితేందర్ రెడ్డిని ఇతర సిబ్బందిని తక్షణమే సర్వీస్ నుండి రిమూవ్ చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాక్సిటీ కేసు నమోదు చేయాలని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గాడిపెల్లి యాకన్న అన్నారు. సీఐ జితేందర్ రెడ్డి ఇతర పోలీసు సిబ్బంది మానసిక ఒత్తిడి కారణంగానే ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని దీనిపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మృతికి కారణమైన వారు ఎంతటి వారైనా వారినీ కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ ను నియమించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు చెడుపాక సందీప్, చెడుపాక రవి, గౌతం, భాష తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వాలిన చెట్లు : ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని గోపాలపురం ఒడితల మధ్య, కొత్తపేట మూలమలుపు నుండి జడల్ పేట, రాంచంద్రపూర్ వరకు ప్రధాన రహదారులపై రోడ్లకు ఇరువైపున నాటిన మొక్కలు గత కొన్ని రోజుల క్రితం గాలి వానకు రోడ్లపై చెట్లు విరిగిపడగా ప్రయాణాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి స్థానిక పోలీసుల చొరవతో రోడ్లపై పడి ఉన్న చెట్లను తాత్కాలికంగా తొలగించడంతో ప్రయాణం కోనసాగింది. రోడ్డుకు ఇరువైపుల నేల వాలిన చెట్లు కురుస్తున్న వర్షాలకు రోడ్డును కమ్మేసినట్టై వాహనదారులకు ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా మారి ఎదురెదురుగా వాహనాలు వస్తే రోడ్డు వెంట పోని పరిస్థితుల్లో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రోడ్డు సంబంధిత అధికారులు చొరవ చూపి రోడ్డుపై వాలిన చెట్లను వెంటనే తొలగించి ప్రజల ప్రయాణాలను సులభతరం చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:** జిల్లా అధికారి గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్ రెడ్డి మండలంలోని ఎంపిపి ఎస్ గూడూరు, ఎంపిపి ఎస్ టాకీస్ ఏరియా, ఎంపిపి ఎస్ శనిగరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యా సంవత్సరం ప్రారంభంలో ఉన్నందున విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వాటిని సంసిద్ధపరిచి కొనసాగింపుగా టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, టీచర్స్, హ్యాండ్ బుక్ ద్వారా తరగతి బోధన చేయాలని సూచించారు. మధ్యాహ్న వన మాసంలో భాగంగా జడ్‌పిహెచ్ఎస్ శనిగరం పాఠశాలలో మొక్కలు నాటారు. పదవ తరగతి విద్యార్థులకు భాష సమస్యలపై పరస్పర చర్చ కొనసాగించారు. అనంతరం కేజిబివి పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో వారి సామర్థ్యాలపై చర్చ పద్ధతి ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారితో పాటు ఎస్ఆర్పీ పిడబ్ల్యాసి పవన్ కుమార్, సీఆర్‌పి లు శ్రీనివాస్, కరుణ లు పాల్గొన్నారు.



## ఫోర్జరీ సంతకాలు చేసిన దుండగులపై కేసు నమోదు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రభుత్వ ఉద్యోగుల ఫోర్జరీ సంతకాలతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అప్లై చేసిన దుండగులపై సోమవారం కేసు నమోదైంది. ఇందుకు సంబంధించి వివరాలు.. ఉద్యోగులకు తెలియకుండానే వారి ఐడీ కార్డులు, సంతకాలను వాడుతున్న కొందరు దుండగులను వరంగల్ తహసీల్దారు సోమవారం గురించి దుండగులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ తహసీల్దారు కార్యాలయంలో కొత్తవాడకు చెందిన ఒక వ్యక్తి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ప్రాథమిక విచారణ జరిపిన ఆర్ఐ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం సిఫార్సు చేశారు. తీరా తహసీల్దారు దగ్గరకు వచ్చే సరికి తహసీల్దారు ఇక్బాల్‌కు అనుమానం వచ్చి జతపర్చిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులకు ఫోన్ ద్వారా సంప్రదించగా వారు తమకు తెలియదని, ఆ సంతకాలు మావి కావని చెప్పడంతో సదరు ఆర్ఐకి తహసీల్దారు ఇక్బాల్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం లేకుండా తమ ఐడీ కార్డులను వాడుకొని సంతకాలు ఫోర్జరీ చేసిన దుండగులపై క్రిమినల్ కేసు నమోదుచేయాలని పోలీసులకు వరంగల్ తహసీల్దారు ఫిర్యాదు చేశారు.

## పోలీసు వ్యవస్థలోదళిత పోలీసులకు రక్షణ కరువు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** దళితుల సంక్షేమం,అభివృద్ధి, రక్షణ ల పై అసెంబ్లీ లో చర్చించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శిపి శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం నిజాంపేట మండలం కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చెస్తామని ఎన్నికలమ్యానిపెస్టోలో హమి ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానం లో అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చెస్తామన్నా హమి హమిగానే మిగిలిపొయిందన్నారు. అంబేద్కర్ ఆభయ హస్తం పథకానికి మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని,ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను విభజించి ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చెస్తామనె హమి ని నిలబట్టుకొవాలని ఎస్సీ, ఎస్టీ ల పై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకొవాలని కోరారు. దళిత పోలీసులపై దౌర్జన్యాలు రోజు రోజుకు మితిమీరుతున్నాయని దీనికి నిదర్శనమే అశ్వరావుపేట ఎస్సైకి జరిగిందని పోలీసు వ్యవస్థలో ఇకనైనా అగ్రవర్ణ పోలీస్ అధికారులకు అవగాహన కల్పించి ఇలాంటి సంఘటనలు పునరాలతో కాకుండా చూస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం మహేష్ తదితరులుపాల్గొన్నారు.




## సింగరేణి ఓసి త్రీ కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని సింగరేణి ఓసి త్రీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ ఆదేశాల మేరకు, వివిధ గనులు వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది సహకారంతో ప్రతి కార్మికునికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, మేనేజర్లు భాను ప్రసాద్, శ్రీనివాస్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, డాక్టర్ హరి ప్రసాద్, సింగరేణి ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు ఉత్సాహంగా పని చేయాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని గ్రామాలలో శానిటేషన్,వన మహోత్సవం కార్యక్రమాన్ని అధికారులు ఉత్సాహంగా పనిచేసి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, అడిషనల్ డిఆర్‌డిఓ అధికారి వసుమతి సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వసుమతి అధికారులతో రివ్యూ ఏర్పాటు చేసి మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పూర్తి స్థాయిలో శానిటేషన్ కంప్లీట్ చేయాలని వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, ఎంపీఓ అయిత రామకృష్ణ, ఏపీవో అలీమ్, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు కూలీల బోనస్ డబ్బులు చెల్లించాలి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు వేసవి కాలంలో చెట్టు చేమ పాములు తేళ్లు విషపురుగులు సంచరిస్తున్న కూలీలు అడవులలో తునికాకు సేకరించి సమీప గ్రామాలలో అడవి శాఖ అధికారులు కేటాయించిన తునిగాకు కళ్ళంలో కలేదార్లకు బీడీల తయార్ కు ఉపయోగపడే తునికాకును సేకరించి విక్రయించడం జరిగింది. ఇట్టి తునిగాకు బోనస్ డబ్బులు గ్రామాలలో కొంతమందికి మాత్రమే రావడం జరిగింది. తునికాకు సేకరించిన కూలీలకు పూర్తిస్థాయిలో డబ్బులు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు,బ్లాక్ నర్సింహారావు,ఎల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని కార్యాలయంలో సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను సహాయక ప్రాజెక్టు అధికారి ఏటూరునాగారం ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (36) దరఖాస్తులను సహాయక ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. బుటారం గ్రామం ఏటూర్ నగరం మండలం ములుగు జిల్లా కి చెందినా యాలం నీలమ్మ తండ్రి లక్ష్మయ్య సిఆర్‌టి పోస్టు ఇప్పించాలని రమణక్కపేట గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందిన మేడ పుష్పమ్మ భర్త బోర్రయ్య హటవి హక్కుల పత్రము ఇవ్వాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసంత రావ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ . పోచం డిప్యూటి డైరెక్టర్ దామోదర స్వామి ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం, వివిధ భాగాల అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించకూడదు

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** పరిమితికి మించి ప్రయాణికులను ఆటో లో ఎక్కించుకుని ప్రమాదకర డ్రైవింగ్ చేయకూడదు ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండలంలోని చిన్న బోయినపల్లి వద్ద జాతీయ రహదారిపై సోమవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీల్లో ఆటోలో 23 మందినీ వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్స్, ఓనర్ లు ట్రాఫిక్ నిబంధనలకు లోబడి నిబంధనలు అతిక్రమించకుండా పరిమితికి లోబడి ప్రయాణికులను తమ వాహనాల్లో ఎక్కించుకోవాలని, ప్రభుత్వా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా ప్రమాదకర డ్రైవింగ్ చేస్తూ, లైసెన్సులు ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు ఆటోలలో వేలాడుతూ ప్రయాణించడం ద్వారా ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని కూలీలు ఎవరు కూడా ప్రమాదకరంగా వాహనాల్లో ఎక్కువ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఆర్పీఎఫ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకోని మంచి ఫలితాలు సాధించాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకోని ప్రణాళిక ప్రకారం చదువుకోని మంచి ఫలితాలు సాధించాలని మాధన్నపేట జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలూరి రాంచంద్రు అన్నారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళిక బద్దంగా చదివి సత్ఫలితాలు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్చన, సుధా వాణి, అశోక్, వెంకన్న, లీల, విశాల, పిఇటి సంతోష్, సిఆర్‌పి చంద్రమౌళి, విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సారు.. కోసం తల్లిదండ్రులతో విద్యార్థులు నిరసన



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ఒకే ఉపాధ్యాయునితో బోధన జరగటం లేదని తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు మండల వనరుల కేంద్రం వద్ద సోమవారం ప్లేకార్డులతో నిరసనకు దిగారు. మండలంలోని వెంకటాపూర్ (బిజి) గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలుగా ఒకే ఉపాధ్యాయునితో బోధన జరుగుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో బోధన సరిగా జరుగాక తమ పిల్లలు చదువులో వెనుకబడి పోతున్నారని వారు వాపోయారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియమాకం చేపట్టాలని ఎన్నోసార్లు మండల విద్యాధికారికి వినతి పత్రాలు అందిజేసిన ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి తమ పిల్లల భవిష్యత్‌ను కాపాడాలని వారు డిమాండ్ జేశారు. వారం రోజుల్లో ఉపాధ్యాయులను ఏర్పాటు చేయకుంటే చలో డిఈఓ కార్యాలయం కార్యక్రమం చేపడుతామని వారు హెచ్చరించారు. అనంతరం ఎంఆర్సీ గోవర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు.

## మనోవేదనకు గురైన తండ్రి ఆత్మహత్య

**ప్రజాపక్షం/దుబ్బాక:** కూతురు ప్రేమ వివాహం చేసుకునందుకు తీవ్ర మనోవేదనకు గురైన తండ్రి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అచ్చుమాయపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాలు ఉన్నాయి. దుబ్బాక మండలం అచ్చుమయపల్లి గ్రామానికి చెందిన సోమరం లింగం కు ఒక కూతురు, కుమారుడు ఉన్నాడు. కూతురు రెండు నెలల క్రితం తల్లిదండ్రులకు ఇష్టలేని ప్రేమ వివాహం చేసుకుంది. అప్పటి నుంచి తండ్రి లింగం తీవ్రమనోవేదనకు గురయ్యాడు. పొలం వద్ద తుకానికి నీరు పెడతానని ఇంట్లో చెప్పి వెళ్లి పొలం వద్ద చెట్టుకు ఉరేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుడు భార్య రేణవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్‌మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## రైతుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల మంత్రిశ్రీధర్ బాబు సహకారంతో రైతుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డిసోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసామ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కాఈర్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా సంఘానికి ఐదు గుంటల స్థలంలో పాటు సంఘ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కెటాయించిన నేపథ్యంలో ఎంపిపి బన్సోడ రాణీ బాయి,జడ్పిటీసి గుడాల అరుణ,ఎంపిటీసీ సభ్యలకు శాలువాలు కప్పి సన్మానించారు,సంఘ అభివృధికి తమవంతుగా తోడ్పాటు అందించిన ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.భవిశ్యత్తులో సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి రాణీ బాయి,జడ్పిటీసీ గుడాల అరుణ,ఎంపిటీసీ సబ్యులు మంచినీళ్ల దుర్గయ్య,రేవెల్లి మమత,చల్ల రమాదేవి,ఆకుతోట సుదాకర్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాపు,సంఘం మాజీచైర్మెన్ ఎనమండ్ర వామన్ రావు,కాంగ్రేస్ నాయకులు కలికోట వరప్రసాద్,కోట సమ్మయ్య,కట్కం అశోక్ పాలక వర్గ సభ్యులు చీర్ల తిరుపతి రెడ్డి,చీర్ల శ్రీనివాస్,మేసినేని కృష్ణా రావు,పంతంగి సుమన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** 61 సంవత్సరాల వారసుల వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మాని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ వారసుల జాక్ జిల్లా చైర్మన్ చేన్నపురి హరీష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం వీఆర్ఏలు 20555 మంది 81 85 జీవో ప్రకారంగా 16758 మందిని రెగ్యులర్ చేసి ఉద్యోగాలు ఇచ్చారు. మిగిలిన 61 సంవత్సరాలు దాటిన 3,797 వీఆర్ఏ వారసులు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 81, 85 జీవో జారీ చేసిందని, ఇప్పటి వరకు సర్కులర్ సర్కులర్ జారీ అయి సంవత్సరం కాలం నడుస్తున్న 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసుల ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గంధం సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూతం రాజు, కోశాధికారి చెన్నూరు కరుణాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేనక లావణ్య, నరసింహులు, మధు సాయి, వరుణ్, వెంకటేశ్వర్లు, బి.కిరణ్, రాజు, లక్ష్మణ్ రాజు, భద్రయ్య సాంబయ్య, సమ్మయ్య, సుధాకర్ మధుకర్, ఎండి రహీం, నవీన్, వనజ, ఎం.రమేష్, బి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## మెగారక్తదాన శిబిరం



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకాంగ్రేస్‌పార్టీనాయకుడు రఘునాయకుల ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటివారి సౌజన్యంతో మెగారక్తదాన శిభిరాన్ని నిర్వహించారు ఈసంధర్భంగా ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి 73వ జన్మదినవేడుకల సంధర్భంగా వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రక్తదానశిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈరక్తదాన కార్యక్రమంలో దాదాపుగా 50 మంది రక్తదానం చేయడం జరిగిందని అన్నారు ఈకార్యక్రమంలో డా,నవీన్‌కుమార్,డా,మమత,రెడ్‌క్రాస్‌సొసైటి డా,ఎండి తాహెర్‌మసూద్,సమ్మిరెడ్డి,కత్తి సంపత్,రాజేశ్వర్‌రెడ్డి,కీర్తి వెంకటేశ్వర్లు,మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులలో సృజనాత్మకతను వెలికి తీయాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** హనుమకొండలోని నేరేళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ 11వ డ్రాయింగ్ కాంపిటీషన్ జరిగింది. ఆడపిల్లలను కాపాడండి అనే అంశపై ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల మాట్లాడుతూ పిల్లల్లో కళల పట్ల ఆసక్తి తల్లిదండ్రులు గమనించి ఆ కళకు పదును పెట్టె దిశగా ఎదగనివ్వాలన్నారు. ఈ మధ్య కాలంలో ఆడపిల్లల మీద జరుగుతున్న అన్యాయాలను గురించి మాట్లాడుతూ ఆడపిల్లలను ఎలా పెంచాలో తెలుసుకోవడమే కాదు..మగ పిల్లల్ని ఎలా పెంచకూడదో కూడా తల్లిదండ్రులు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేసారు. తన ప్రయత్నం కొందరిలో నైనా మార్పు రావాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త డికెన్స్, ఆర్టిస్ట్ రజనికాంత్, కవయిత్రి ప్రసూన తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## కడియంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఆల్ యూనివర్సిటి కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటి దూర విద్యా కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శాగంటి శ్రీనివాస్ పుష్పగుచ్చం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## తై బజార్ వేలం పాట



**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో 2024 2025 సంవత్సరానికి సంబంధించి తైబజార్ వేలంపాటను సోమవారం రోజు నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేకాధికారి తాసిల్దార్ గఫర్ మియా సమక్షంలో పంచాయతీ కార్యదర్శి నగేష్ ఆధ్వర్యంలో వేలంపాట కొనసాగించారు. గ్రామానికి చెందిన మద్దెల చంద్రశేఖర్, రాజా గౌడ్, బొద్దుల జోగయ్య వేలం పాటలో పాల్గొన్నారు. బోద్దుల జోగయ్య ఒక లక్ష 47 వేల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తాసిల్దార్ గఫర్ మియా, పంచాయతీ కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ తై బజార్ వేలంపాటలో పాల్గొని సహకరించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్య, కారోబార్ వంశీ ,సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## హామీలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/కొడిపలి:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫస్టోలో రైతుల ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి బీజేవైఎం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికలలో రైతులకు ఏకాకాలంలో రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా కింద ఎకరాకు 15 వేల రూపాయలు సాయం ఇస్తానని అబద్ధాలు చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని అలాగే ప్రజానావానిలో కూడా దరఖాస్తు చేశామని కమిటీ పేరుతో కాలయాపన చేయవద్దని వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని ఎడల పెద్ద ఎత్తున బిజెపి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి రాజు, లక్ష్మణ్, జిల్లా నాయకులు బాలింగం, మణిక అశోక్, కృష్ణ, నర్సింలు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి లో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని రోగులకు వైద్య పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపించేశారు. ఈ వైద్య శిబిరాని మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ సందర్శించి ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నిర్మల సుప్రియ దేవి ఆశ వర్కర్లు జ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం తహిసిల్దార్ లక్ష్మణ్ బాబుకు భాజపా కిసాన్ మోర్చా మండల నాయకుడు సిద్దిరాములు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు, రూ.500 బోనస్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు బి కొండ రాములు, నాయకులు సుంకరి కిష్టయ్య, విఠల్, ప్రవీణ్, తదితరులున్నారు.

## ప్రభుత్వ న్యాయవాదులు నియామకం



**ప్రజాపక్షం/వరంగల్ లీగల్ :** హనుమకొండ జిల్లా కోర్టులో పలువురిని ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించారు. జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాదులైన కె.నర్సింహరావు, నల్ల మహాత్మా, తోట రాజ్ కుమార్, రావుల వాణిలను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించారు. ఈ సందర్భంగా వారిని సోమవారం పలువురు న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి...

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోల శశిధర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెదక్ ఎమ్మెల్యేగా శశిధర్ రెడ్డి ఉన్న సమయంలో వారికున్న సంబంధాలను మెదక్ అభివృద్ధి చేసిన రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఆయన హాయంలో మెదక్ రైల్వే లైన్ కు అంకురార్పణ చేసి రైల్వే లైన్ కు అయ్యే ఖర్చుల్లో సగభాగం ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాసి ఖర్చులు భరించి పనులు ప్రారంభించిన విషయాన్ని వారు గుర్తు చేసుకున్నారు. రాజీవ్ నగర బాట పేరుమీద అనేక ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి ఉన్న దగ్గర వాటర్ ట్యాంకులను నిర్మించామన్నారు.

### భీమదేవరపల్లిలో



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో జయంతి నిర్వహించగా నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ.. రాజశేఖర రెడ్డి వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమని, రాజకీయాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడిన మహానేత అని కొనియాడారు. పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న వైఎస్ఆర్ స్ఫూర్తితో హాత్‌సే హాత్ జోడో యాత్ర ద్వారా ప్రజలను కలిసానని రాహుల్ గాంధీ ప్రకటించడం వైఎస్ఆర్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. 2004లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఉచిత విద్యుత్, పెండింగ్ విద్యుత్ బకాయిలు రద్దుపై తొలి సంతకం చేసి, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలతో ఆయన ప్రజలకు మరింత దగ్గరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, మాజీ వైస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా, మాజీ సర్పంచు కొంరయ్య, మాజీ ఎంపిటిసి బొల్లంపెల్లి రమేష్, పొన్నాల మురళి, బొల్లంపెల్లి షడ్రక్, గట్టు ప్రభాకర్, పూర్ణచందర్, పోల్సాని గోపాల్ రావు, కొమురయ్య, కుమారస్వామి, సతీష్, కళావతి, పాల్గొన్నారు.

### కొడకండ్లలో

**ప్రజాపక్షం/కొడకండ్ల:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ వైఎస్ఆర్ 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఏపీ మాజీ సీఎంగా పని చేశారని, వారి పాలనలో రైతులకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, గ్రామీణ ప్రజలకు ఆరోగ్యభీమా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత అంబులెన్స్ సేవలు, మహిళలకు తక్కువ వడ్డీరుణాలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సీడబ్ల్యూఈఓ ఆధ్వర్యంలో నోట్స్‌బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్‌లోని 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో సోమవారం ఎన్‌హెచ్‌ఆర్‌సీడబ్ల్యూఈఓ ఛైర్మన్ మహ్మద్ మొయినోద్దీన్ ఆదేశానుసారం వంగపహాడ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి గనిపాక కుమార్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మొయినోద్దీన్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగానే విద్యా సంవత్సరం మొదలవగానే ఏదో ఒక పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం వంగపహాడ్ పాఠశాలను ఎంచుకున్నామన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి గనిపాక కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు జ్ఞానాన్ని సంపాదించి అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. అలాగే ఎన్‌హెచ్‌ఆర్‌సీడబ్ల్యూఈఓ నిరుపేదలకు అన్ని విధాలా సాయం చేసేందుకు ఎల్లపుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీడబ్ల్యూఈఓ ప్రధాన కార్యదర్శి వేణుగౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, తిరుపతి, మేఘరాజ్, సుబ్రహ్మణ్యం, పరమేశ్, ఆనంద్‌కుమార్, రఘువీర్, బాబు, నరేందర్, సంగారెడ్డి జిల్లా మహిళా వింగ్ అధ్యక్షురాలు అంజలి, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

### మంగపేటలో



**ప్రజాపక్షం/మంగపేట:** సమాజం మరువలేని మహనీయుడు జాతి గర్వించదగ్గ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ అంటే సంక్షేమ సారధి అని కొనియాడారు. ఆయన పాలనలో రైతు రుణమాఫీ ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక పథకాలను అమలు చేశారన్నారు. దండగలా పడి ఉన్న వ్యవసాయ రంగాన్ని పండగ చేసిన అపర భగీరథుడు వైయస్సార్ అని సాంబశివరెడ్డి అన్నారు. అనంతరం అకినేపల్లి మల్లారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నాగేశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్ సరోజా ఎస్‌జిటి రామ్ సింగ్, వికాస్, అగ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు పూర్ణ ప్రసాద్, తిరుపతిరావు, శేషారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, తొండపు శ్రీనివాసరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### గార్లలో



**ప్రజాపక్షం/గార్ల :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని గార్ల మండల కేంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రేస్ పార్టి మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ అద్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రంలోని స్దానిక బస్టాండ్ వరణలో గల వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రావూరి వెంకటరామయ్య, జేడ్పిటిసి జాటోత్ జాన్సి లక్ష్మ బాయి ,మాజీ ఎంపిపి మాలోత్ వెంటలాల్ , కాంగ్రేస్ పార్టి జిల్లా ఎస్సి సెల్ కన్వినర్ బాపనపల్లి సుందర్ , కాంగ్రేస్ మహిళా నాయకురాలు శంషాద్ బేగం,ఎస్ఎస్‌యుఐ నాయకులు ఎస్‌కె యాకూబ్ పాష, కొనతం సత్యనారాయన రెడ్డి,దీకొండ రాము ,కోలా కుమార్ గైడ్ , పిల్లలమర్రి వీరస్వామి తదితరులు పాల్గోన్నారు.

### మనోహరాబాద్‌లో



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకొని కళ్ళకల్ జాతీయ రహదారి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కలిసి సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుతూ వైఎస్ఆర్ అమర్ రహే, జై కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ఆర్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ఫీజు రియంబర్స్మెంట్, 108 అంబులెన్స్ సర్వీస్ లాంటివి ఎన్నో పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ డైరెక్టర్ వీరబోయిన గోపాల్ ముదిరాజ్,వీరబోయిన రమేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు శ్రీశైలం గౌడ్, సత్యనారాయణ, నరసింహ, ప్రభాకర్ గౌడ్, లద్దిపిర్ల శ్రీనివాస్ గౌడ్, ఎర్రోళ్ల వెంకటేష్, గంగిడి మల్లారెడ్డి, ఐలేష్ యాదవ్, మోయిన్, సర్వింగ్ గౌడ్, అన్వర్, కుమ్మరి మహేష్, మల్లేష్, బిక్షపతి, రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### హన్మకొండలో



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి భారతదేశం గర్వంచేతగ్గ గొప్ప నాయకుడని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ భవన్‌లో వైఎస్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై 8 1949న ఆయన జన్మించిన వైఎస్సార్ సెప్టెంబర్ 2వ తేది 2009న ఆయన ప్రస్థానం ముగిసిందన్నారు. వైఎస్ రాష్ట్ర విభజనకు ముందు 2004 నుంచి 2009 వరకు 14వ ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అద్భుతమైన పరిపాలన గావించారని వివరించారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలతోనే ఒంటిచేత్తో కాంగ్రెస్‌ను రెండోసారి కూడా అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వైఎస్సార్ నాలుగు సార్లు కడప ఎంపీగా, ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు ఆరు సార్లు పులివెందుల నుంచి వరుస విజయాలతో ఎన్నికైయ్యారని వెల్లడించారు. ఓటమి ఎరుగని రాజకీయ నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్సార్ సేవలు ఇప్పటికీ స్థిరస్థాయిగా ప్రజల మదిలో నిలిచిపోతుందన్నారు. ఆయన జీవిత చరిత్ర నేటి తరం రాజకీయ నాయకులకు దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ యాదవ్,డాక్టర్ రామక్రిష్ణ, రేపల్లి రంగనాథ్, మహమ్మద్ ఖుర్షీద్, నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, సంపత్ యదవ్, మహమ్మద్ అంకూష్,రేపల్లి రంగనాద్, అలీ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

### రామాయంపేటలో



**ప్రజాపక్షం/రామాయంపేట:** ఉమ్మడి ఆంద్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిది పల్లె రాంచందర్‌గౌడ్ అద్వర్యంలో సోమవారం కాంగ్రేస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా రాంచందర్‌గౌడ్ మాట్లాడుతూ వైఎస్‌తో రామాయంపేటకు ప్రత్యేక అనుబందం ఉందని గుర్తుచేశారు. వైఎస్ హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య శ్రీ, ప్రజాపథం పథకాలు ఇక్కడే ప్రారంబించడం జరిగిందన్నారు. అప్పట్లో రామాయంపేట అభివృద్ది కోసం అనేక సార్లు వైఎస్ఆర్‌ను కలువడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంద్రప్రదేశ్‌లో మేజర్ గ్రామ పంచాయతీల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పంచాయతీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరిగిందన్నారు.

### కొహెడలో



**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, రైతుల కోసం రుణ మాఫీ, ప్రజల ఆరోగ్యం కోసం అంబులెన్స్ ఆరోగ్యశ్రీ పథకం, ప్రాజెక్టులు, పెన్షన్లు, ఇండ్లు, ఉన్నత విద్యవిధానం అమలు చేశారని పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు కృషి చేయాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి వన మహోత్సవంలో నాటే మొక్కల పురోగతిపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జిల్లా అధికారులు శాఖల వారిగా వనమహోత్సవంలో భాగంగా నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. వర్షాకాలం ప్రారంభమైనందున విరివిగా మొక్కలు నాటాలని దీన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకోని నిర్థిష్ట గడువులోపు లక్ష్యం పూర్తి చేయాలన్నారు. లక్ష్యసాధన కోసం అనువైన స్థలాలను గుర్తించి మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈపనులు జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కు నిర్దేశించిన 25,58,317 మొక్కలు నాటే లక్ష్యాన్ని వివిధ శాఖలద్వారా పూర్తి చేసేందుకు చర్యలకు తీసుకోవాలని తెలిపారు. అటవీశాఖ ద్వారా 50వేలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 6.14లక్షలు, పంచాయతీ రాజ్ 7లక్షలు, నీటి పారుదల శాఖ 13967, వ్యవసాయ శాఖ లక్ష, ఉద్యానవన, పట్టుపరిశ్రమల ద్వారా 1.62లక్షలు, ఎక్సైజ్ శాఖ 95వేలు, మున్సిపాలిటిల ద్వారా 6.98లక్షలు, విద్యాశాఖ 50వేలు, పశుసంవర్థక శాఖ 38,400, పరిశ్రమల శాఖ 6వేలు, గనులశాఖ 8,400, మొక్కలు నాటడానికి ప్రణాళిక చేసినట్లు వివరించారు. స్థలాల ఎంపిక జాగ్రత్తగా చేయాలని, నాటడమే కాక వాటి నిర్వహణ, సంరక్షణకు అనువుగా ఉండేట్లు చూడాలన్నారు. వనమహోత్సవ కార్యక్రమం ప్రగతి గురించి రోజువారీగా నివేదికలు సమర్పించడంతో పాటు వివరాలు వెంటనే అన్‌లైన్ నమోదుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు రూపొందించిన సమయంలో జిల్లా మంత్రులను, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రత్యేక అధికారులు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ వర్గాలను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్, డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, జడ్పిసిఇఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పలు దరఖాస్తులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు దరఖాస్తులు అందజేశారు. ప్రధానంగా ధరణిలోని డిజిటల్ సైన్, పలు భూ సమస్యలు, ధరణి రికార్డ్‌లో సర్వే నెంబర్లు మిస్సింగ్, తదితర వాటిపైన ఆరు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

## కొండంపల్లి గ్రామస్తులకు న్యాయం చేస్తాం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని సింగరేణి ఓసిత్రీలో భూములు కోల్పోయి. ఇండ్లు కోల్పోతున్న కొండపల్లి గ్రామస్తులకు న్యాయం చేస్తామని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం గణపురం మండలంలోని కొండపల్లి గ్రామములో నిర్మించుకున్న ఇండ్ల వివరాలు గ్రామస్తుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు తగు న్యాయం చేస్తామన్నారు. గ్రామస్తులకు పునరావాస ప్యాకేజీ అందించి గ్రామాన్ని తరలిస్తామన్నారు. ఈ పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. గ్రామస్తులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామన్నారు. అనంతరం వారి పరిస్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మోతిలాల్, ఇంచార్జ్ తాసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్, ఎమ్మార్ఐ దేవేందర్ రెవెన్యూ సిబ్బంది, కొండంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడే బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీ డ్రా...

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 1వ తరగతి (డే స్కాలర్ ) నందు 18 సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈనెల 9వ తేదీ (నేడు) ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం నందు గల సమావేశ మందిరంలో తీసే లక్కీ డ్రాకు హాజరుకావాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె దయానంద రాణి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఇంటి నుండి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రతిఇంటినుండి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. నూతన ఆవిష్కరణలకు సిద్దిపేట జిల్లా వేదికగా నిలువాలని సూచించారు.సోమవారం క్యాంపు కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ పోస్టర్ రిలీజ్ చేశారు. చదువుతో వయస్సుతో పనిలేదని, ప్రతి ఒక్కరు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. విద్యా శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలల్లో పాటు గ్రామాల్లో ఈకార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టె అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందన్నారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయరంగ ఆవిష్కరణ, సూక్ష్మ చిన్నతరహా ఆవిష్కరణలతో పాటు తదితర ఆవిష్కరణలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ప్రదర్శన గల రెండు నిమిషాల వీడియో , ఆవిష్కరణకు సంబంధించి నాలుగు ఫోటోలు 100 పదాలతో రాసి ఆసక్తి గల వారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెంబర్ 9100678543కి పంపాలని సూచించారు. వృత్తి, ఊరు, పేరు జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 5వ తేదీలోగా పంపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఈడిఎం ఆనంద్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ ఇప్పించాలని పెట్రోల్ పోసుకోబోయిన వికలాంగుడు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** తనకు వికలాంగుల పెన్షన్ ఇవ్వాలని కోరుతూ ఓ వికలాంగుడు జనగామ జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతున్న గ్రీవెన్స్ సందర్భంగా పెట్రోల్ వంటిపై పోసుకునే ప్రయత్నం చేశాడు. పోలీసులు గమనించి లాక్కున్నారు. వివరాల్సి పరిశీలిస్తే బచ్చన్నపేట మండలానికి చెందిన పాగాల రమేష్ గత కొన్ని రోజులుగా పెన్షన్ కోసం ధరఖాస్తు చేస్తున్నాడు. 85 శాతం వికలాంగుడిగా అర్హత ఉన్నా పెన్షన్ రావడం లేదు. దీనితో కార్యాలయాల చుట్టు తిరిగి విస్తుపోయిన రమేష్ సోమవారం గ్రీవెన్స్ జరుగుతున్న సందర్భంగా పెట్రోల్ బాటిల్‌లో మీటింగ్ హాల్‌లోకి వచ్చి పెట్రోల్ పోసుకునే ప్రయత్నం చేశాడు. అక్కడ ఉన్నవారు వెంటనే గమణించి లాక్కున్నారు. పెన్షన్ అందించెలా కృషి చేస్తామని కలెక్టర్ హామి ఇచ్చారు. విఆర్ఎల ధర్నాసోమవారం గ్రీవెన్స్ సందర్భంగా విఆర్ఎలు జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వయించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత తమను గుర్తింస్తారని భావించగా ఇప్పటి తమకు విధులు అప్పగించడం లేదని, సమస్యలు తీర్చడం లేదని ఆందోళన చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.



## నూతన ఆవిష్కరణలకు సంగారెడ్డి జిల్లా వేదిక కావాలి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి ః** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మీ ఆవిష్కరణ ప్రదర్శించే నూతన ఆవిష్కరణల కోసం ప్రతి ఒక్కరు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. ఆసక్తి గల వారు ఆవిష్కరణ పేరు ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో ఆవిష్కరణలకు సంబందించిన నాలుగు పోటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్సోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. పేరు, వయస్సు, ఫోటో , వృత్తి ,( గామం పేరు. జిల్లా పేరుతో వివారలతో ఆగస్టు 3 వ తేదీ లోపు పంపించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంల ఆదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాదురి, డిఆర్ఓ పద్మజారాణి, పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూన్సిరెడ్డిల సహకారంతో గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు అన్నారు. సోమవారం మండలంలోని వల్మిడి, సిరిసన్న గూడెం గ్రామాలలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూన్సిరెడ్డిల ఆదేశాల మేరకు సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్మిడి గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నీరటి చంద్రయ్య, నాయకులు రాఘవరావు, కృష్ణమూర్తి, షరీఫ్, ఆదినారాయణ, మహేందర్ రెడ్డి, రంగయ్య, అశోక్, సోమ నారాయణ, లలిత, రాములు, రాజు, రవి, ఇంద్రారెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కడియం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టును రూపకల్పన చేసి నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించారన్నారు. రానున్న రోజులలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో రఘునాథపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు బొల్లం అజయ్, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మాల్కాపురం లక్ష్మయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, మేకల నరేందర్, గౌరిగె రవి, ఏదునూరి గట్టేశం, గడ్డమీది కిరణ్‌గౌడ్, చెంచు రమేష్, లోనె శ్రావణ్, కడియం యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.